Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143




Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 109 | Saturday 29.03.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి : 6 | సంచిక : 109 | శనివారం 29. 03. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

అందరం కలిసి కృషి చేస్తే ఇండియా...

## నెంబర్ వన్ స్థానం



**బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ని మాత్రమే వదిలేసి.. అంతా తీసుకుపోయారు**

**యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోంది : చంద్రబాబు**

**కమ్యూనికేషన్ రంగంలో ప్రైవేట్ సంస్థల ఎంట్రీ గేమ్ ఛేంజర్ అని వ్యాఖ్య**

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2014లో ప్రపంచంలో పదో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఇప్పుడు ఐదో స్థానానికి చేరుకుందని చెప్పారు. యావత్ ప్రపంచం ఇప్పుడు భారత్ వైపే చూస్తోందని అన్నారు. మద్రాస్ ఐఐటీలో నిర్వహించిన 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ 2025' కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాలలో నెంబర్ వన్ గా ఉందని చంద్రబాబు కితాబునిచ్చారు. ఎన్నో రకాల ఆన్ లైన్ కోర్సులు కూడా అందిస్తోందని చెప్పారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ లలో 80 శాతం సక్సెస్ అవుతున్నాయని తెలిపారు. స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాన్ని అందుకుందని చెప్పారు. మద్రాస్ ఐఐటీలో 35 నుంచి 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారని అన్నారు. ఐఐటీలను స్థాపించడం దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని చెప్పారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలతో భారత్ అభివృద్ధి బాట పట్టిందని చంద్రబాబు అన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు చేపట్టిందని... ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని చెప్పారు. బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ను మాత్రమే మనకు వదిలేసి... మన దేశం నుంచి అంతా తీసుకుపోయారని అన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ మాత్రమే ఉండేవని... ఆర్థిక సంస్కరణల తర్వాత ప్రైవేట్ సంస్థల ఎంట్రీ ఇవ్వడం ఒక గేమ్ ఛేంజర్ అని చెప్పారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ను కలుస్తానని చెప్పినప్పుడు రాజకీయ నాయకులతో తనకు సంబంధం లేదని ఆయన చెప్పారని... ఆ తర్వాత ఆయనను ఒప్పించి అపాయింట్ మెంట్ తీసుకున్నానని, 45 నిమిషాలు మాట్లాడానని తెలిపారు. హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ కంపెనీ పెట్టాలని కోరానని చెప్పారు. ఇప్పుడు అదే మైక్రోసాఫ్ట్ కు తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల సీఈవోగా ఉన్నారని కొనియాడారు. మన దేశానికి ఉన్న

మిగతా 2 లో

క్లిష్ట పరిస్థితుల్లో...

## అండగా ఉంటాం..

మయన్మార్, థాయ్‌లాండ్‌లో భూకంపంపై మోదీ ట్వీట్



న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మయన్మార్, థాయ్ లా ండ్ దేశాలను శుక్రవారం శక్తిమంతమైన భూకంపాలు వణికించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో రెండు దేశాల్లో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజా విపత్తుపై భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు విచారం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆయా దేశాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు మోదీ ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. 'మయన్మార్, థాయ్‌లాండ్‌లో భూకంపం పరిస్థితిపై ఆందోళనగా ఉంది. అక్కడి ప్రజలందరి

మిగతా 2 లో

విజయ్‌కుమార్‌కు మరోసారి...

## ఏసీబీ నోటీసు



ఆమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వైసీపీ ప్రభుత్వ హయాంలో సాక్షి, బ్లూ మీడియాకు దోచిపెట్టిన కేసులో ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డికి ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. అయితే ఈసారి నోటీసులో విచిత్రాలు బయటపడ్డాయి. ఏప్రిల్ 2న గుంటూరు ఏసీబీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేశారు ఏసీబీ అధికారులు. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్‌లో ప్రస్తుత దశలో మిమ్మల్ని అరెస్ట్ చేయబోమని నోటీసులో పేర్కొంది. 2024 నవంబర్ 14న అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం నమోదైన కేసులో విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేసింది. కేసు విచారణ సందర్భంగా అవసరమైన డాక్యుమెంట్లు అన్ని తీసుకురావాలని తెలిపింది. ఈసారి విచారణకు రాని పక్షంలో బీఎన్ఎస్ఎస్‌లో సెక్షన్ 35 (6) కింద అరెస్ట్

మిగతా 2 లో

సంస్థ అభివృద్ధికి, ప్రజలకు మరింత...

## మెరుగైన సేవలు

**వచ్చే ఖరీఫ్ నాటికి మరింత సమర్థవంతంగా ధాన్యం కొనుగోళ్లు : మంత్రి**

**విజయవాడలో సివిల్ సప్లయిస్ లిమిటెడ్ బోర్డు సమావేశం**

**మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమావేశం**

**ఖరీఫ్ సీజన్ లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలపై మంత్రి సమీక్ష**



విజయవాడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ 227వ బోర్డు సమావేశం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధికి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలను మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్‌లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, దీనికి

మిగతా 2 లో

అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే...

## కూటమి ధ్యేయం



**ప్రజాసేవకే మా కుటుంబం అంకితం**

**మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసమే సీఎం చంద్రబాబు డ్వాక్రా తెచ్చారు**

**గత పాలకులు పథకాలు అమలు చేయకుండా మోసం చేశారు**

**3వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి వెల్లడి**

కుప్పం, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ప్రజాసేవకే తమ కుటుంబం అంకితమైందని నారా భువనేశ్వ రి అన్నారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని , అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని అన్నారు. గత పాలకులు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. 3వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం నక్కలపల్లి, రామకుప్పం మండలం కొంగన పల్లిలో నారా భువనేశ్వరి పర్యటించారు. నక్కలపల్లిలో స్వర్గీయ

మిగతా 2 లో



వైసీపీ కార్యకర్తలకు...

## నా హ్యాట్సాఫ్ : జగన్

**స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థులు వీరోచితంగా గెలిచారన్న జగన్**

**ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకంజ వేయలేదని కితాబు**

**ఈ విజయాలతో పార్టీకి మరింత ఉత్తేజం వచ్చిందని వెల్లడి**

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రాష్ట్రంలో వివిధ చోట్ల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థులు వీరోచితంగా పోరాడి గెలిచారంటూ వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేశారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా, చంద్రబాబు అహంకారాన్ని

మిగతా 2 లో

ఉల్లాసంగా, ఉత్సాహంగా...

## విద్యాభ్యాసం : మంత్రి


**ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే'**

**వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు**

**1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు వర్తింపు**

**విద్యార్థులపై పాఠశాల విద్య భారం తగ్గించడమే లక్ష్యం**

**నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు**



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విద్యార్థులపై పాఠశాల విద్య భారాన్ని తగ్గించేందుకు, వారిలో నైపుణ్యాలను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త


మిగతా 2 లో

# రూ.53 లక్షలతో నిర్మించిన అదనపు గదులను... ప్రారంభించిన ఇంచార్జ్ మంత్రి

## పాల్గొన్న జిల్లా కలెక్టర్, చిత్తూరు ఎం ఎల్ ఏ

మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయం
బిసి ల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ ముందుండి నడిపిస్తున్న ముఖ్యమంత్రి
ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన బిసి లకు ఋణపడి ఉన్నాం
దేశం లో ఎక్కడా లేని విధంగా రూ.4,000 లు పెన్షన్ పంపిణీ చేసి శభాష్ అనిపించుకున్న ముఖ్యమంత్రి
ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్ ల పంపిణీ
గత 9 నెలల కాలం లో చిత్తూరు డిపో కు 31 నూతన ఆర్ టి సి బస్సుల కేటాయింపు
: రాష్ట్ర రవాణా శాఖ మంత్రి
సర్వాంగ సుందరంగా నిర్మాణం పూర్తయిన బిసి భవన్
బిసి భవన్ లో పలు సామాజిక కార్యక్రమాల నిర్వహణ
: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
రాష్ట్రంలో ప్రజల సంక్షేమం ఏకైక అజెండాగా ఏర్పడిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వం
బిసి లకు వెన్నుదన్నుగా ప్రభుత్వం : చిత్తూరు ఎం ఎల్ ఏ





చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 28: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిసిల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ ముందుండి నడిపిస్తున్నారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరులో మహాత్మా జ్యోతి రావు పులే బిసి భవన్ లో రూ.53 లక్షలతో నిర్మించిన అదనపు వసతి గృహాలను ఇంచార్జ్ మంత్రి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహావిష్కరణ చేసి విభిన్న ప్రతిభావంతు లైన బాల బాలికలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సహాయక ఉపకరణాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో బిసి ల సంక్షేమా నికి మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, వారి సేవలను నిరంతరం స్మరించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు బిసి లు తమ వంతు పాత్ర పోషించారని, వారికి ప్రభుత్వం ఎల్లపుడూ ఋణపడి ఉంటుందన్నారు. బిసి లంటే బ్యాక్ వార్డ్ కాస్ట్ గా కాకుండా బ్యాక్ బోన్ కాస్ట్ గా భావించి వారి అభివృద్ధిని ప్రభుత్వం ఎన్నడూ విస్మరించదన్నారు. నాలుగు సార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా పని చేసిన నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా వాసి కావడం మన అదృష్టం అన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో బిసిల అభివృద్ధికి బృహత్తర కార్యక్రమాలను చేపట్టుటకు సిద్ధంగా ఉన్నారని, ఇందులో భాగంగా రాష్ట్రంలో మరే జిల్లాలో లేని విధంగా గతంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2017 సం.లో మంజూరైన బిసి భవన్ ను సకల సౌకర్యాలతో, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రారంభించుకోవడం జరిగింద న్నారు. బిసి ల జీవనోపాధులను మెరుగ పరచడానికి వ్యవసాయ, పశు పోషణ, మొదలైన రంగాల ద్వారా పూర్తి సహకారం అందిస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.4,000 లు పెన్షన్ పంపిణీ చేసి శభాస్ అనిపించుకున్నారన్నారు. మహిళలకు సహాయంగా వారికి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా ఉచితంగా మూడు సిలిండర్ల పంపిణీ కార్యక్రమం చేపట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నా మన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 9 నెలల కాలంలో చిత్తూరు డిపోకు 31 నూతన ఆర్టీసీ బస్సులను మంజూరు చేశామన్నా రు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు. చిత్తూరు జిల్లా చెన్నై, బెంగళూరు పట్టణాలకు దగ్గరగా ఉండడం, ఎక్స్ ప్రెస్ వే , నేషనల్ హైవే లు అనుసం ధానం కావడంతో పలు పరిశ్రమలు ఏర్పా టుకు అవకాశం ఉందని, యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యుల చొరవతో స్వచ్ఛంద సంస్థలు నోడల్ ఏజెన్సీల ద్వారా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలో దాదాపు 301 మంది విభిన్న ప్రతిభావంతులైన బాల బాలికలకు ట్రైసైకిల్ లు, హియరింగ్ ఎయిడ్ లు, మొదలగు సహాయక ఉపకరణాల పంపిణీ చేపట్టామన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ అన్ని హంగులతో మహాత్మా జ్యోతి రావు పూలే బిసి భవన్ ను నిర్మించుకు న్నామని, ఈ భవనంలో భవిష్యత్తులో పలు కార్యక్రమాలు చేపడతామన్నారు. బిసిల అభ్యున్నతికి అవసరమైన పలు సమావేశాలు, పోటీ పరీక్షల నిర్వహణకు అవసరమైన శిక్షణా తరగతులు, సామా జిక కార్యక్రమాలు నిర్వహణకు బిసి భవన్ ను ఉపయోగించడం జరుగుందన్నారు. కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణకు అవసరమైన వెలుతురుతో కూడిన గదులు, త్రాగునీటి వసతి, వంట గది, అదనపు గదులతో బిసి భవన్ నిర్మాణం చేయడం జరిగిందని, బి సి సంక్షేమ శాఖ అధికారులు బి సి భవన్ పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.చిత్తూరు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షే మం ఏకైక అజెండాగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి రాజకీయంగా ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ లకు సమాన హక్కులు కల్పించారు. బిసి ల ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిని త్యం వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. చిత్తూరు నియోజక వర్గంలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నా రు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, ఉప మేయర్ రాజేష్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకట రమణ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ భాష, ఈడి బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నాయకులు చల్లా బాబు, ఏ ఎస్ మనోహర్, గాంధీ, అట్లూరి శ్రీనివాసులు, చంద్ర ప్రకాష్, కార్పొ రేటర్లు సుజని, అశోక్, ఇందు కురబ కార్పో రేషన్ డైరెక్టర్ రమణ, బీసీ నాయకులు సిఎంటి త్యాగరాజన్, షణ్ముగం, సతీష్, శ్రీనివాసులు, పూసల రవి, రాణి, శరత్ చంద్ర, అద్దంకి రమణ, విజయ కుమార్, నాగరాజు గౌడ్, ధరణి ప్రకాష్, వెంకటేష్ యాదవ్, గోపాల్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే...







ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. గ్రామంలోని రాములవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మల్బరీ తోటలను నారా భువనేశ్వరి పరిశీలించారు. ఆ తర్వాత పట్టు పరిశ్రమలను సందర్శించారు. పట్టు పురుగుల నుంచి దారం తయారీ విధానంపై అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు.

**పట్టు మహిళా రైతులతో భేటీ**

నక్కలపల్లిలో పట్టు మహిళా రైతులతో సమావేశమైన నారా భువనేశ్వరి మహిళలు భయాన్ని వదిలి ధైర్యంగా ముందడుగు వేస్తే సాధించలేనిది ఏం లేదన్నారు. నిజం గెలవాలి యాత్ర చేయడానికి నేను భయపడ్డాను. నిత్యం ప్రజా సేవలో ఉండే చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు మేము చాలా బాధపడ్డాము. ఆ సమయంలో ప్రపంచంలోని తెలుగువారంతా ఆయనకు మద్దతుగా నిలబడ్డారు. టీడీపీ కుటుంబసభ్యులు ముఖ్యంగా మహిళలు అందించిన ప్రోత్సాహం, ధైర్యంతో నేను యాత్రను కొనసాగించాను. యాత్ర చేసేప్పుడు అన్ని వర్గాల ప్రజలను కలిసే అవకాశం , వారి కష్టసుఖాలను ప్రత్యక్షం చూసే అవకాశం నాకు కలిగింది. చంద్రబాబు గారు మహిళల కోసం రూపొందించి అమలు చేసిన పథకాల గురించి వారు నాకు చెబుతుంటే ఆశ్చర్యపోయాను.

**ఎలీప్ ద్వారా మహిళలకు నాణ్యమైన శిక్షణ**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం సీఎం చంద్రబాబు గారు 32 ఏళ్ల క్రితం ఎలీప్ ను స్థాపించారు. దీని ద్వారా ఎంతోమంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి వెళ్లారు. ఇదే ఎలీప్ ను ఇప్పుడు మన కుప్పంలో ఏర్పాటు చేశాం. నేను కుప్పం నియోజకవర్గ మహిళలను కోరేది ఒక్కటే. ఎలీప్ ద్వారా నాణ్యమైన శిక్షణ పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగండి. అలాగే చంద్రబాబు గారు స్థాపించిన డ్వాక్రా ద్వారా మహిళలు ఆర్థికంగా ఉన్నతి సాధించాలని కోరుకుంటున్నాను. బ్యాంకు రుణాలను డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. పేదరికం లేని సమాజం సీఎం చంద్రబాబు గారి లక్ష్యం. పేదలందరికి సొంతిళ్లు, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నానని నారా భువనేశ్వరి అన్నారు.

# సంస్థ అభివృద్ధికి, ప్రజలకు మరింత...

గాను రూ.8,138 కోట్ల నగదును రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ధాన్యం కొనుగోలును మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఆర్ఎస్కేలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న దీపం-2 పథకం గురించి మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. మొదటి ఉచిత సిలిండర్ పొందేందుకు 2025 మార్చి 31 వరకు గడువు ఉందని, ఇప్పటివరకు 98 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని ఆయన పేర్కొన్నారు. ఈ సిలిండర్లను నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకోవచ్చని, పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరీ చేయబడుతుందని తెలిపారు. డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన మొత్తం లబ్ధిదారుల ఖాతాలో తిరిగి జమ చేయబడుతుంది. ఈ పథకానికి సంబంధించిన సమస్యలు లేదా సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1967కు కాల్ చేయాలని సూచించారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, భద్రతను మెరుగుపరిచేందుకు ప్రైవేటు గోడౌన్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని ద్వారా గోడౌన్లలోని సరుకు నిల్వలను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించవచ్చు. అంతేకాకుండా, ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు.విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం కోసం హాస్టల్స్‌కు 1.14 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. తృణధాన్యాల వినియోగం పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, త్వరలో చౌక ధరల దుకాణాల ద్వారా రాగులు, కొర్రలు, సజ్జలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలో ప్రకటిస్తామని, తృణధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు.ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఎండీ మంజీర్ జిలాని, కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ సభ్యులు బోడపాటి శ్రీధర్, కడాలి ఈశ్వరి, పద్మజ, ఆనంద్, కోటి, పట్టాభి, తోట పార్థసారథి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# ఉల్లాసంగా, ఉత్సాహంగా...

విధానాన్ని అమలు చేయనుంది. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ 'నో బ్యాగ్ డే' అనే వినూత్న కార్యక్రమాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. బడి అంటే బరువైన పుస్తకాలతో నిండిన బ్యాగులు, పరీక్షల భయం అనే ముద్రను చెరిపేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని విద్యార్థులకు చదువును మరింత ఆనందదాయకంగా మార్చేందుకు, నైపుణ్యాలను వెలికితీసేందుకు 'నో బ్యాగ్ డే' కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' నిర్వహించనున్నారు. పుస్తకాల భారం తగ్గించి ఆటపాటలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. 'నో బ్యాగ్ డే' రోజున విద్యార్థులకు సాంప్రదాయ తరగతులకు బదులుగా అనేక రకాల వినోదాత్మక, విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసే ప్రయత్నం చేస్తారు.

**: నో బ్యాగ్ డే'లో విద్యార్థులకు వినోదం, విజ్ఞానం**

- క్విజ్ పోటీలు: విద్యార్థుల జ్ఞానాన్ని పరీక్షించేందుకు, వారిలో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు క్విజ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- వృత్తి విద్యా శిక్షణ: విద్యార్థులకు వివిధ వృత్తులపై అవగాహన కల్పించి, ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇస్తారు.
- సెమినార్లు, చర్చలు: సమకాలీన అంశాలపై నిపుణులతో సెమినార్లు నిర్వహించి, విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తారు.
- క్రీడా పోటీలు: విద్యార్థుల్లో శారీరక ధారుడ్యాన్ని పెంపొందించేందుకు వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తారు.
- లలిత కళలు: డ్రాయింగ్, పెయింటింగ్, సంగీతం, నృత్యం వంటి లలిత కళల్లో విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీస్తారు.
- మాక్ పార్లమెంట్: విద్యార్థులకు రాజకీయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు మాక్ పార్లమెంట్ నిర్వహిస్తారు.

దీనిపై మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... "విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తిని పెంచేందుకే 'నో బ్యాగ్ డే' కార్యక్రమం. ఇది విద్యార్థులకు ఒక వినూత్న అనుభూతిని అందిస్తుంది. నైపుణ్యాధారిత విద్యకు ప్రాధాన్యత ఇవ్వడమే మా లక్ష్యం. 'నో బ్యాగ్ డే' అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది విద్యావ్యవస్థలో ఒక నూతన శకానికి నాంది పలుకుతుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరింత ఉత్సాహంగా, సంతోషంగా విద్యను అభ్యసిస్తారని ఆశిద్దాం" అని అన్నారు.

# అందరం కలిసి కృషి చేస్తే ఇండియా...

గొప్ప వరం జనాభా అని చంద్రబాబు చెప్పారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని... మన దేశానికి మరో 40 ఏళ్ల వరకు ఆ సమస్య లేదని అన్నారు. అందరం కలిసి కృషి చేస్తే త్వరలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని చెప్పారు. తాను తెలంగాణలోని కరీంనగర్ కు చెందిన అమ్మాయినని పరిచయం చేసుకున్న సృజన... ప్రతి ఇంట్లో టెక్నాలజీ డెవలప్ అవ్వాలి, ప్రతి ఒక్కరూ ఏఐ, ఎంఎల్ (మెషీన్ లెర్నింగ్) నేర్చుకోవాలి అన్నారు కదా... ఏఐ, తదితర టెక్నాలజీలను మరింత అభివృద్ధి పరిచేందుకు విద్యావ్యవస్థను ఎలా ముందుకు తీసుకెళ్లాలనుకుంటున్నారు? అటువంటి విద్యా వ్యవస్థల్లో ఐఐటీలను ఎలా భాగస్వాములను చేస్తారు? అని ప్రశ్నించింది. అందుకు చంద్రబాబు బదులిచ్చారు. నువ్వు ఎప్పుడు పుట్టావమ్మా అని అ అమ్మాయిని అడిగారు. ఆ అమ్మాయి 1997లో సర్ అని వెల్లడించింది. అయితే నువ్వు పుట్టడానికి రెండేళ్ల ముందే సీఎంను అయ్యాను.... నీది ఏ జిల్లా అని అడిగారు. కరీంనగర్ అని ఆ విద్యార్థిని వెల్లడించింది. అక్కడ్నించి చంద్రబాబు తన ప్రసంగం కొనసాగించారు. "నువ్వు హైదరాబాద్ ను చూసి ఉంటావు... ఎంత డెవలప్ అయిందో తెలుసు కదా. ఎవరికైనా సరే ఆలోచనలు అనేవి ఉండాలి... వాటిని ఆచరణలో పెట్టాలి. భవిష్యత్ అంతా క్వాంటమ్ కంప్యూటింగ్ రంగానిదే. ఐటీ గురించి పెద్దగా ఎవరికీ తెలియని రోజుల్లో నేను ఐటీ గురించి మాట్లాడాను. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటింగ్ అంటే చాలామందికి తెలియదు. ప్రస్తుతం భారతదేశంలో 68 శాతం మంది ఏఐని ఉపయోగిస్తున్నారు. అంతెందుకు... హైదరాబాద్ ను ఎవరు డెవలప్ చేశారు? అని గూగుల్ అంకుల్ ని అడగండి... ఏఐ సాయంతో సమాధానం వస్తుంది. చాలామంది తెలిసో, తెలియకో ఏఐని వినియోగిస్తుంటారు. రియల్ డేటా ఉండాలే కానీ ఏదైనా సాధ్యమే. ఇప్పుడన్నీ సెన్సార్ల సాయంతో అనేక పనులు చక్కబెడుతున్నాం. శరీరంలో గ్లూకోజ్ శాతం ఎంత ఉందో కూడా సెన్సార్లు చెప్పేస్తాయి. దాన్నిబట్టి మనం ఆహారం తీసుకుంటే సరిపోతుంది. నా చేతి వేలికి ఉన్న రింగ్ చూడండి... ఇది ఏ పూజారి ఇచ్చిన ఉంగరమో కాదు... ఏ మూఢ నమ్మకాలతో ధరించిన వస్తువో కాదు. ఇదొక మానిటరింగ్ డివైస్. ఉదయం లేవగానే నా శరీరం సంసిద్ధతను ఈ రింగ్ చెప్పేస్తుంది. స్లీప్ స్కోర్, హార్ట్ బీట్... ఇలా అనేక అంశాలను ఈ రింగ్ వెల్లడిస్తుంది. దాన్ని బట్టి నేను నడుచుకుంటాను" అని వివరించారు.



# వైసీపీ కార్యకర్తలకు...

చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినా... కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని, జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా వైసీపీ కార్యకర్తలు వెనుకంజ వేయలేదని కొనియాడారు. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా, వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ మన పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ధైర్యంగా నిలబడి వైసీపీ అభ్యర్థులను గెలిపించుకున్నారని ప్రశంసించారు. "విలువలకు, విశ్వసనీయతకు పట్టం కడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన వైసీపీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులను చూసి గర్వపడుతున్నాను. కష్టసమయంలో వీళ్లు చూపించిన ధైర్యం పార్టీకి మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ ఎన్నికలను సమన్వయపరుస్తూ విజయానికి బాటలు వేసిన వివిధ నియోజకవర్గాల ఇన్చార్జిలు, జిల్లా అధ్యక్షులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది అందరినీ అభినందిస్తున్నాను. వైసీపీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ వెన్నెముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్" అంటూ జగన్ పేర్కొన్నారు.

# విజయ్‌కుమార్‌కు మరోసారి...

చేస్తామని ఏసీబీ పేర్కొంది. అయితే విజయ్‌ను అరెస్ట్ చేయబోమంటూ నోటీసులో ఏసీబీ చేర్చిన అంశంపై హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయవాదులు, తెలుగుదేశం పార్టీ వర్గాలు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో విచారణకు హాజరుకావాలి అని ఏసీబీ నోటీసులు ఇవ్వగా.. తనకు తీరిక లేదని విజయకుమార్ రెడ్డి దుమ్మా కొట్టిన విషయం తెలిసిందే.కాగా.. జగన్ మీడియాతో పాటు, బ్లూ మీడియాకు నిబంధనలు ఉల్లంఘించి వందల కోట్లు ప్రకటన రూపంలో దోచిపెట్టిన విజయ్ కుమార్‌కు ఇదివరకే ఏసీబీ నోటీసులు ఇచ్చింది. విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. ఆయన అందుబాటులో లేకపోవడంతో మెయిల్‌తో పాటు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి కూడా ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఏసీబీ విచారణకు మాజీ కమిషనర్ దుమ్మా కొట్టారు. తాను బిజీగా ఉన్నానని.. వీలు చూసుకుని వస్తానంటూ సమాధానమిచ్చారు. అంతేకాకుండా విజయ్‌కుమార్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. తొలిసారి నోటీసులకు విజయ్‌కుమార్ హాజరుకాకపోవడంతో ఏసీబీ మరోసారి ఆయనకు నోటీసులు జారీ చేసింది. పైగా అరెస్ట్ చేయమంటూ కూడా నోటీసులో ఏసీబీ పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. పుట్టినరోజు నాడే కిరాతకం.. యువకుడి దారుణ హత్య అయితే.. గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత మీడియాతో పాటు అనుకూల మీడియాకు కూడా ప్రభుత్వ ప్రకటనల రూపంలో వందల కోట్లు దోచిపెట్టారు విజయ్ కుమార్. దీనిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం .. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే బాధ్యతను ఏసీబీకి అప్పగించింది

# క్లిష్ట పరిస్థితుల్లో...



భద్రత, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నా. అవసరమైన సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. సహాయక చర్యలపై మయన్మార్, థాయ్‌లాండ్ దేశాల ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని కేంద్ర విదేశాంగ శాఖను కోరాను' అని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మయన్మార్‌ను శక్తిమంతమైన భూకంపం వణికించిన విషయం తెలిసిందే. రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో నిమిషాల వ్యవధిలోనే రెండు భూకంపాలు వచ్చాయి. ఈ భూకంపం ధాటికి.. థాయ్‌లాండ్‌లోనూ ప్రకంపనలు నమోదయ్యాయి. థాయ్ రాజధాని బ్యాంకాక్‌లో 7.3 తీవ్రతతో బలమైన ప్రకంపనలు సంభవించాయి. దీంతో వందలాది భవనాలు నేలమట్టమయ్యాయి. అప్రమత్తమైన థాయ్ ప్రభుత్వం బ్యాంకాక్ లో అత్యయిక పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించింది.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు అవ్వొద్దు : సినీనటుడు సుమన్



కందుకూరు : విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని సినీ నటుడు సుమన్ తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని హైదరాబాద్ టెక్నో స్కూల్ 14వ వార్షికోత్సవంలో పాల్గొని కరస్పాండెంట్ రఘురాం రెడ్డి, ప్రిన్సిపాల్ కవిత లక్ష్మీలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ.. విద్యార్థులు సన్మార్గంలో పయనించాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడితే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని చెప్పారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని అన్నారు. ప్రాథమిక విద్యనే పునాది రాయి అని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని కోరారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని సూచించారు. హైదరాబాద్ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కవిత లక్ష్మి, రంగారెడ్డి జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల సంఘం అధ్యక్షుడు నారాయణరెడ్డి, కోశాధికారి మహేందర్ రావు, నోబుల్ హైస్కూల్ కరస్పాండెంట్ బైరు కొండల్ రెడ్డి , మహేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# హత్యా ప్రయత్నం కేసులో నిందితుడు ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ అరెస్టు.

సత్యవేడు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 28: వాహనంతో ఢీ కొట్టి చంపడానికి ప్రయత్నిం చిన కేసులో తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కన్నవరం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ తేరువాయి భాస్కర్(44)ను స్థానిక పోలీస్ అధికారులు గురువారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకు న్నారు.ఇందుకు సంబంధించి శుక్రవారం సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం లో సీఐ మురళి నాయుడు కేసు వివరాల ను మీడియా సమావేశంలో వివరించారు. సత్యవేడు పట్టణం ఉలవ చేను క్రీడాకారు డు పవన్ కబాడీ ఆడడానికి తరచూ నాగ లాపురం మండలం బీరకుప్పం గ్రామానికి వెళ్తున్న నేపథ్యంలో కన్నవరం హరిజన వాడ సంధ్య కుమార్తె సుమిత్ర తో పరిచ యం ఏర్పడి అది ప్రేమగా మారింది అన్నారు.గడచిన మూడేళ్లుగా వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం కొనసాగుతుంద న్నారు.అయితే పవన్ సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు రాయగా,అదే సమయంలో సుమిత్ర కూడా నాగలాపురం అక్షర జూనియర్ కాలేజీలో ఇంటర్ పరీక్షలు రాసి ఇండ్ల వద్ద ఉన్నార న్నారు.పవన్ సుమిత్రను కలుసుకోవడానికి కన్నవరం హరిజనవాడకు వెళ్లడం షరా మామూలుగా మారింది అన్నారు.ఇదే సందర్భంలో కన్నవరం హరిజనవాడకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ కూడా సుమిత్ర తల్లి సంధ్యతో మూడేళ్లుగా అత్యంత సన్నిహితంగా ఉంటున్నారన్నా రు.దీంతో సంధ్య మాట విని సుమిత్రను ప్రేమించవద్దని,పరువు తీయవద్దని కన్నవ రం వస్తే చంపేస్తానంటూ ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ పవన్ హెచ్చరిస్తూ బెదిరించడం జరిగింది అన్నారు. అయితే ఈ విషయా న్ని పవన్ సుమిత్రకు చెప్పారన్నారు. పైగా తమ ప్రేమ వ్యవహారంలో భాస్కర్ ఎలా జోక్యం చేసుకుంటారో అంటూ గట్టిగా బుద్ధి చెప్పాలని సుమిత్ర కోరడంతో పవన్ కక్ష పెంచుకున్నాడు.ఈ నేపథ్యంలోనే సత్య వేడులో నివాసం ఉంటున్న స్నేహితుడు భరత్, బీరకుప్పం హరిజనవాడలో నివాస ముంటున్న కబడ్డీ ప్లేయర్స్ సారధి, ఉదయ్లు కు చెప్పి ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ ని బెదిరిం చాలని నిర్ణయించారన్నారు.ఇందులో భాగంగానే మార్చి 24వ తేదీన పవన్ తన స్నేహితుడైన భరత్ తో కలిసి ద్విచక్ర వాహ నంపై బీర కుప్పం గ్రామానికి వెళ్లారన్నారు. అక్కడ కబడ్డీ ప్లేయర్స్ సారధి,ఉదయ్లను కలిసి భాస్కర్ ను బెదిరించాలని మాట్లా డుకున్నారన్నారు.అంతట పవన్ భాస్క ర్కు ఫోన్ చేసి నువ్వు ఏమన్నా సుమిత్ర బంధువా దీనిపై కన్నవరం వచ్చి మాట్లాడు తామన్నారు.అదే సమయంలో మధ్యా హ్నం రెండున్నర గంటల సమయంలో ముగ్గురు స్నేహితులతో కలిసి వచ్చి భాస్కర్తో గొడవకు దిగారన్నారు.పవన్ను బూతు మాటలతో భాస్కర్ తిట్టడంతో నలుగురు రెచ్చిపోయారు.ఈ క్రమంలో నలుగురు కలిసి భాస్కర్ను కొట్టారన్నారు. అయితే ఇది తట్టుకోలేని ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ ప్రతీకారంగా పవన్ను మట్టు పెట్టాలని నిర్ణయించుకున్నారన్నారు.మార్చి 24వ



తేదీ సాయంత్రం నాలుగున్నర గంట ల ప్రాంతంలో ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ అశోక్ లైలాండ్ లగేజ్ వ్యాన్ నడుపుతూ సత్యవేడు నుంచి కన్నవరం గ్రామానికి వెళు తుండగా మార్గమధ్యలో ఏయంపురం గ్రామానికి సమీపంలో నాగసుబ్బమ్మ భూమి వద్ద పవన్ ముగ్గురు స్నేహితులతో కలిసి స్కూటీపై ఎదురుగా రావడం గమ నించారన్నారు.దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ కోపోద్రిక్తుడై ఎలాగైనా చంపేయాలి అన్న ఉద్దేశంతో వాహనం స్పీడ్ పెంచి స్కూటీని ఢీ కొట్టారన్నారు.భాస్కర్ నడిపిన వాహనము నాగభూషణమ్మ భూమిలోకి దూసుకుపోయి ఆగిందన్నారు.దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ వాహనం నుంచి కింద దిగి చూడగా పవన్తో పాటు మిగిలిన ముగ్గురు స్నేహితులు తీవ్రంగా గాయపడి కింద పడడంతో ఇది గమనించిన భాస్కర్ వాహనం విడిచిపెట్టి పరారయ్యారన్నారు. దీనిపై బాధితుడు పవన్ను ఫిర్యాదు చేయడంతో ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ పై హత్యప్రయత్నం కేసు నమోదు చేసినట్టు ఈ సందర్భంగా సిఐ మురళి నాయుడు పేర్కొన్నారు.ఈ కేసును వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున దర్యాప్తు జరపడంతో నిందితుడు భాస్కర్ ను అరెస్టు చేయడం జరిగిందన్నారు.కాగా ఇదే కేసు సంబం ధించి తమకు న్యాయం చేయాలంటూ బాధిత వర్గాలు కొందరు సర్కిల్స్ ఇన్స్పెక్టర్ మురళిని కలిశారు.అయితే చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామని బాధిత వర్గాలకు తప్పకుండా న్యాయం జరుగు తుంది అన్నారు.ఈ సమావేశంలో నాగలా పురం ఎస్ఐ సునీల్ తదితరులు ఉన్నారు.

## పీలేరు వ్యవసాయ మార్కెట్ ...
## కమిటీ చైర్మెన్ గా పురం. రామ్మూర్తి



పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 28:(అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పురం రామ్మూర్తి,నీ నియమిస్తూ ఉత్త ర్వులు జారీ అయ్యాయి ఈ సందర్భంగా పురం రామ్మూర్తి మాట్లాడుతూ నా కష్టాన్ని గుర్తించి నా మీద నమ్మకంతో పెట్టిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని మార్కెట్ యార్డుకు సంబంధించి అభివృద్ధి కి తోడ్పడుతూ అవినీతికి తావు లేకుండా న్యాయమైన పాలన అందిస్తానన్నారు.

# తమిళనాడుకు పరవళ్ళు తొక్కుతున్న గంగ.

వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 28: పుష్పాలు వెదజల్లి నీటిని విడుదల చేసిన అధికారులు తమిళనాడుకు ఇటు ఆంధ్ర, అటు తమిళనాడు అధికారులు సంయుక్తం గా తెలుగు గంగ నీటిని విడుదల చేశారు. శు క్రవారం తిరుపతి జిల్లా సత్యవేడు మండలం తొండుగులి జీరో పాయింట్ వద్ద తెలుగు గంగ ఈఈ సుబ్బరత్నా రెడ్డి, తమిళనాడు నీటిపారుదల శాఖ ఏఈ సతీష్ తదితరులు పుష్పాలు వెదజల్లి జలహారతితో నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి గంగ ఈఈ సుబ్బ రత్నారెడ్డి మాట్లాడుతూ చెన్నై వాసుల దాహార్తిని తీర్చడానికి గంగను విడుదల చేసామన్నారు.తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు కండలేరు జలాశయం నుంచి 1300 క్యూసెక్కులు మార్చి 24వ తేదీన గంగ విడుదల అయిం దన్నారు.1996 నుంచి తెలుగు గంగ నీటిని క్రమం తప్పకుండా విడుదల చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటివరకు తమిళనాడుకు 113 టీఎంసీల నీటిని పంపడం జరిగింది అన్నారు.కాగా జీరో పాయింట్ వద్ద 0.32 సెంటీమీటర్ల లోతు 52 క్యూసెక్కుల ప్రవా హవేగంతో గంగ పరవళు



ళ్ళ తొక్కుతోంది. మూడు నెలల పాటు తమిళనాడుకు గంగ ప్రవహిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగ డిఈ శ్రీహరి, ఏఈ ఈలు వెంకటేశులు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలి
### పీలేరు లో ముస్లిం మత పెద్దల నిరసన




పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 28: అన్నమయ్య జిల్లా పీలేరు అల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు, వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పీలేరు పట్టణంలోని అన్ని మసీదుల్లో శుక్రవారం నల్ల రిబ్బన్లతో ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింల హక్కులకు తీవ్ర నష్టం కలగనుందని, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ఇది ప్రమాదకరమని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి చెందినవని, వాటిపై ఏ విధమైన ప్రభుత్వ జోక్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ బిల్లుతో ముస్లిం మైనారిటీ హక్కులు హరించి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జామియా మస్జిద్ ముత్తవల్లిలు, ఇమామ్ లు, ముస్లిమ్ పెద్దలు మరియు రాజకీయ రహితంగా యువత ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఏప్రిల్ 11 జరిగే ......
## లాంగ్ మార్చ్ కార్యక్రమాన్ని
## జయప్రదం చేయండి
### తాలేటి రామచంద్ర పిలుపు


శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 28: శ్రీకాళహస్తి భారతదేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ 11 జరిగే లాంగ్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం, చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తిరుపతి జిల్లా కార్యదర్శి తాలేటి రామచంద్ర పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలో గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భం గా తాలేటి రామచంద్ర మాట్లాడుతూ పెరిగిన ధరలను నియంత్రించాలని, నిరు ద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. జాతీయ సంపద ప్రభుత్వాస్తులను ప్రైవేటీకరణం చేయడం తక్షణమే ఆపేయాలని, దేశంలో బిజెపి చేస్తున్న మతతత్వ రాజకీయాలను ఆపా లన్నారు. నేతాజీ ,ఐ.ఎన్.ఏకి సంబంధించి నపత్రాలను కేంద్రప్రభుత్వంబహిరంగ పరచాలని ఈ లాంగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీలో ఏప్రిల్ 11వ తేదీన ఢిల్లీలో (లాంగ్ మార్చ్)జరిగే ఈ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకు లు, ప్రజా సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# సమాచారం అడిగితే దాడులు తప్పవా?

### రౌడీలను ఉసిగొల్పుతున్న పౌరసమాచార అధికారి
### సమాచార హక్కు చట్టం మొదటి అప్పీలేట్ పై స్పందన
### అవినీతి బయటపడుతుందని పౌరసమాచార అధికారి,సంఘమిత్ర కుమ్మక్కు

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి28: చౌడేపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ(వెలుగు) లో జరిగిన అక్రమాలు వెలికి తీయడానికి సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం 18 ఫిబ్రవరి 2025 న చౌడేపల్లి వెలుగు కార్యాలయానికి సదరు కార్యాలయానికి సంబందించిన స్వచ్ఛందముగా వెల్లడించవలసిన 17 అంశముల నివేధికను,మండల సమాఖ్య లో గల 32 గ్రామ సమాఖ్యలకు సంబందించి వరుసగామూడునెలలు శ్రీనిధి,బ్యాంకులింకేజీ,ఉన్నతి,సి.ఐ.యఫ్ కు సంబందించిన బకాయిల వివరాలు,చారాల గ్రామ సమాఖ్య 1 లో ఏయే సంఘాలు లెక్కలు తేడాలున్నాయని,అటువంటి గ్రూపు సభ్యుల పైన వెలుగు ఆద్వర్యం లో తీసుకున్న చర్యలు,గత ఐదు సంవత్సరాలు గా సంఘమిత్రల పై ఏవైనా అభియోగాలు ఉన్నాయా,వాటి వివరాలు,చారాల గ్రామ సమాఖ్య శ్రీరామ మహిళా సంఘం 1999 లో ఏర్పాటు చేశారు.అప్పటి నుండి నిర్వహించిన మినిట్స్ పుస్తకాలు,బ్యాంకు వివరాలు,గ్రూపు సభ్యుల చేరికలు తొలగింపులు,వి.ఓ బకాయిలు,శ్రీనిధి బకాయిలు,గ్రూపు ప్రారంభం నుండి జరిగిన ఆడిట్ వివరాలు,సంఘమిత్రలు,కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు,అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సందర్శించిన వివరాలు,స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పుంగనూరు బ్రాంచ్ అకౌంట్ నెంబర్ 11372065236, ఇండియన్ బ్యాంకు చౌడేపల్లి బ్రాంచ్ 6809198385 అకౌంట్లకు సంబంధించిన స్టేట్ మెంట్లు,సమాచారం అడిగిన వారి పేర్లు గోప్యంగా ఉంచాలని,సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం 2(జే)(2) ప్రకారం ప్రతిపేజిని ధృవీకరించి,2(జే)(1)ప్రకారం రికార్డుల తనిఖీ కోసం సమాచారం అడగడం జరిగింది.ఐతే పొంతన లేని సమాధానాలు ఇవ్వడమే కాకుండా గతం లో ధరఖాస్తు దారుడు సమాచారం కొరకు ధరఖాస్తు చేసుకున్నాడని,సమాచారం ఇచ్చామని,కూడా సమాచారం ఇవ్వడమే కాకుండా సంఘమిత్ర ద్వారా గ్రామం లో ఎక్కడైతే సమస్య ఉందో అక్కడ అందరికి తెలిసేవిధముగా చేశారు.ఐతే ప్రస్తుతం సదరు సమాచార హక్కు చట్టం ధరఖాస్తుదారుడు గ్రామం లోకి వెళ్తే చంపేస్తామంటూ బెదిరింపులు వస్తున్నాయి.ఒకవేళ సదరు ధరఖాస్తు దారుడికి ఏదైనా జరిగితే దానికి పూర్తిబాధ్యత సదరు పౌరసమాచార అధికారి,సంఘమిత్ర నే కారణం అని ధరఖాస్తుదారుడు గతం లోనే పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది.ఐతే ఈ అసంపూర్తి సమాచారం పై మొదటి అప్పీలేట్ డి.ఆర్.డి.ఎ అధికారులకు పంపగా వారు స్పందించి వెంటనే ధరఖాస్తు దారుడు అడిగిన సమాచారం ఇవ్వాలని పౌరసమాచార అధికారికి,ధరఖాస్తు దారుడికి ప్రోసీడింగ్



DISTRICT RURAL DEVELOPMENT AGENCY :: CHITTOOR

From
Smt.B.Sreedevi, M.Sc., M.Phil.,
Project Director (FAC),
DRDA,Chittoor.

To
The Assistant Project Manager,
M.S.Coordination, Chowdepalle (M),
Chittoor District.

Roc.No.DRDA/D/223/RTI/20 Dt. 26/03/2025

Sub :- DRDA/Velugu, Chittoor – RTI Act, 2005 – Information sought by Sri.V.Hari Prasad, D.No.2-27(A), Charala (P&V), Chowdepalli Mandal, Chittoor District with APM, (MS Coordination), Chowdepalli mandal – Applicant informed total information not furnished and given letter to 1st Appellate Authority submitted - Reg.

Ref :- 1. Lr.No.Nil, Dt.18.02.2025 of Sri.V.Hari Prasad, D.No.2-27(A), Charala (P&V), Chowdepalli Mandal, Chittoor District sent to APM (MS Coordination), Chowdepalli.
2. Lr.No.Nil, Dt.20.03.2025 of Sri.V.Hari Prasad, D.No.2-27(A), Charala (P&V), Chowdepalli Mandal, Chittoor District.

*** *** ***

It is to inform that in the reference cited, Sri.V.Hari Prasad, D.No.2-27(A), Charala (P&V), Chowdepalli Mandal, Chittoor District has requested information relates to VOs in Chowdepalli mandal vide reference 1st cited with APM (MS Coordination), Chowdepalli mandal. The applicant requested (9) different issues where he required the information, but the APM (MS Coordination) has not given full information to the applicant.

In this regard, he approached 1st Appellate Authority, PD., DRDA., Chittoor for necessary instructions to the APM (MS Coordination), Chowdepalle mandal for furnishing the entire information request by him.

Therefore, the APM (MS Coordination), Chowdepalle mandal is hereby directed to furnish the information requested by the Sri.V.Hari Prasad, Charala (P&V), Chowdepalli mandal according to Information Act, 2005 and take proper acknowledgement from the applicant under intimation to this office.

Yours faithfully,

Project Director,
DRDA., Chittoor.

Copy to Sri.V.Hari Prasad, D.No.2-27(A), Charala (P&V), Chowdepalli Mandal, Chittoor District.

పంపడం జరిగింది.ఐతే సదరు పౌరసమాచార అధికారి ధరఖాస్తు దారుడిపైకి రౌడీమూకలను ఎక్కడ ఉసిగొల్పుతాడో అని భయపడుచున్నారు.ఈ సమాచార హక్కు చట్టం ధరఖాస్తు పై ధరఖాస్తు దారుడికి,అతని కుటుంబ సభ్యులకు ఏమైనా జరిగితే వెలుగు పౌరసమాచార అధికారి,సంఘమిత్ర లే బాద్యులని ధరఖాస్తుదారుడు తెలియజేశారు.


# నూతన గ్రామ పంచాయతి కార్యదర్శుల సంఘం ఏర్పాటు

కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 28: పులిచెర్ల మండలంలో నూతనంగా గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘాన్నిమార్చి 28వ తేదిన మండల పరిషత్ అధికారివారి కార్యాలయం నందు ఏర్పాటు చేయడం జరిగింది. పంచాయతీ స్థాయిలో కార్యద ర్శులకు ఎదురవుతున్న సమస్యలను అధిగమించడం కోసం కార్యదర్శుల సంఘా న్ని ఏర్పాటు చేసుకోవడానికి సమతించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి ఆధ్వర్యంలో ఈ కార్యవర్గ కమిటీని ఏర్పా టు చేయడం జరిగినది. కమిటీ నిర్ణయించి న




వరకు కేటాయించిన హోదాలకు తగిన విధంగా స్పందించి ఎప్పటికప్పుడు పంచా యతీ కార్యదర్శులకు ఎదురయ్యే సమస్య ల పైన శక్తి వంచన లేకుండా పోరాడి సమ స్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా జి నాగరాజు కల్లూరు, అధ్యక్షులు ఎం నాగరాజు మంగళంపేట, ఉపాధ్యక్షులు ఏ రమణయ్య బోడిరెడ్డి గారి పల్లి, ప్రధాన కార్యదర్శి సి రమేష్ బాబు కావేటి గారి పల్లి, సంయుక్త కార్యదర్శి డి ప్రవీణ్ కుమార్ గడ్డంవారిపల్లె, కోశాధికారి ఏ కళ్యాణి 106 రామి రెడ్డి గారి పల్లి, కమిటీ సభ్యులుగా శ్రీ బాబు రామకృష్ణ య్య, నాగరాజు, దేవేష్, రవిచంద్ర, ఎం.సుధాకర్, ఆర్ సుధాకర్, బాలాజీ, గణేష్, వెంకటరమణ, మురళి రేణుక, సూర్య, సురేష్, సంతోషన్, శివశంకర్ రెడ్డి, మైసర్, బాలకృష్ణ తదితరులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## ఎమ్మెల్సీ సోము వీర్రాజు ను, ......
## ఓబిసీమోర్చా జాతీయ అధ్యక్షుల్ని
## కలసిన కోలా ఆనంద్



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 28: శ్రీకాళహస్తి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఇటీవల నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికగాబడిన సోము వీర్రాజుతో పాటు ఓబీసీమోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్ ను ఢిల్లీలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిచారు. ఇటీవల కాలంలో భారతీయ జనతా పార్టీ తరుపున ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా సోము వీర్రాజు ఎన్నిక కావడంతో డిల్లీలోని సంఘం, బీజేపీ, ఎన్డీయే రాజకీయ పక్షాల పెద్దలను గత రోజులుగా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## వెదురుకుప్పం నూతన తాసిల్దార్ బాబు
## గారిని మర్యాదపూర్వకంగా....
## కలిసిన మండల టిడిపి నాయకులు




వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 28: వెదురుకుప్పం తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన తాసిల్దార్ బాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన వెదురుకుప్పం టిడిపి నాయకులులోకనాథ్ రెడ్డి,మోహన్ మురళి,మునిచంద్రారెడ్డి, నర సింహయాదవ్,సర్పంచులు శ్రీనాథ్ రెడ్డి, అనుబ్బురాశి, మాజీ సర్పంచిలు రాజారెడ్డి, ఢిల్లీరెడ్డి,భాస్కర్ నాయుడు,మొగిలయ్య, నీటి సంఘం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మండల నాయకులు వెంకటాద్రి నాయుడు, బి.ఎం.రవి,వరప్రసాద్,నాదమునిరెడ్డి,చంద్రబాబు రెడ్డి,నాగిరెడ్డి,జయరామ్ రెడ్డి, హేమ శేఖర్ రెడ్డి,ధర్మారెడ్డి,మోహన్ రెడ్డి, చొక్కా మహేష్,కుమార్, విజయ నరసింహా రెడ్డి, భాస్కర్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,లోకనాథరెడ్డి దేవరాజురెడ్డి, రామకృష్ణారెడ్డి, జైరామరెడ్డి, నాగరాజా,మేఘనాథ్ రెడ్డి,శేఖర్ నాయు డు, ప్రసాద్,గోపాల్ శెట్టి

## పుట్టెడు బాధను దిగమింగి .....
## కన్న తండ్రి ఆశయం కోసం పరీక్ష కు హాజరు..



వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 28: వి కోటమండలం సి. యల్లా గరం ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న వర్షిత తండ్రి శీనప్పనిన్నటి రోజున ఆకస్మి కంగా చనిపోయారు. కొళ్ళు పల్లి కి చెందిన వీరి కుటుంబం చాలా నిరుపేద కుటుంబం అయినా కూతురిని అపురూపం గా పెంచు తూ బాగా చదివిస్తూ ఉండే వాడు. తన కూతురు మంచి ఉద్యోగం చేయాలని అందుకోసం నేను ఏమైనా చేస్తానని పాఠ శాల ఉపాధ్యాయులతో ఎప్పుడూ చెబుతూ ఉండేవారు.కంటికి రెప్పలా కాపాడే తండ్రి మరణం ఆ పసి హృద యాన్ని కుంగి పోయేలాచేసింది. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు ఆమెకు మానసిక ధైర్యం కలుగజేసి తండ్రి ఆశయం కోసం పరీక్ష ను రాసేలా ప్రోత్సహించారు. తండ్రి ఆశయం నెరవేర్చుట కోసం ఆమె పుట్టెడు దుఃఖాన్ని దిగ మింగి పరీక్షలు రాయడం,అందరినీ కన్నీరుతెప్పించింది. ప్రభుత్వపరంగా ఆమెకు సహాయం అందిం చిన మరింత ఉన్నంతంగా ఎదగగలదని పలువురు అంటున్నారు.

## ఎస్ఆర్ పురం ....
## మార్కెట్ కమిటీ చైర్మన్ గా జయంతి



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 28: ఎస్ఆర్ పురం మార్కెట్ కమిటీ చైర్మన్ గా జయంతి నామినేటెడ్ పదవి దక్కింది గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య సతీమణి జయంతి కి నామినేటెడ్ పదవి రావడంతో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు ఎస్ఆర్ పురు మార్కెట్ కమిటీ చైర్మన్ జయంతి ని ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ సందర్భంగా ఎస్ఆర్ పురం మార్కెట్ కమిటీ చైర్మన్ జయంతి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉగాది కవి సమ్మేళనం.

### వి. కోట కవులకు సన్మానం




వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 28: వి.కోట. పట్టణం కు చెందిన ఉపాధ్యాయులు కవులు డాక్టర్ కవికోకిల కొఠారి వెంకటరత్నం, మరియు వి కోట బాలికల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని అయినడాక్టర్ గడ్డం శాంతకుమారి గార్లనుఉగాది కవి సమ్మేళనం లో పాల్గొని ఉత్తమ కవితలు వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమం చిత్తూరు విజయం డిగ్రీ కళాశాల లోచిత్తూరు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. ఈ కార్యక్రమం లోశ్రీమతి డాక్టర్ రామలక్ష్మమ్మ, యం ఆర్. అరుణ కుమారి,సహదేవ నాయుడు,ప్రముఖ సంఘ సేవ కులు శ్రీ ధర్ రెడ్డి, ఉభయ జిల్లా నలుమూలల నుండి కవులు కళాకారులూ పాల్గొన్నారు.

### ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి కు .....

# పూల కిరీటంతో ఘన సన్మానం వైసిపి నాయకులు

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 28: శ్రీకాళహస్తి తొట్టంబేడు వైఎస్ఆర్సిపి ఉమ్మ డి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఉన్నం వాసుదేవ నాయుడు ను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో వైసీపీ నాయకులు ఘనంగా సత్క రించారు. అనంతరం వాసుదేవ నాయుడు కు పుష్పమాలలు వేసి పూల కిరీటం అలం కరించి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ అధికారంలో లేనప్పుడే పార్టీని కాపాడు కుంటూ ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రభుత్వం ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా చేయ డమే మన ప్రథమ కర్తవ్యం గా పని చేద్దా మని అంజూరు తారక శ్రీనివాసులు పిలు పునిచ్చారు. శ్రీకాళహస్తి వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వ యకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో సీనియర్ నాయకుడు ఉన్నం వాసుదేవ నాయుడు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కావడం మనందరికీ గర్వకారణం అని, ఆది నుంచి పార్టీ



కోసం కష్టపడు తున్న నాయకుడని కొనియాడా రు. నన్ను పిలిచి అభినందించినందుకు అంజూరు తారక శ్రీనివాసులుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోవి చంద్ర య్య నాయుడు, స్వర్ణ మూర్తి, భాస్కర్ ముదిరాజ్, చంద్ర రాజు,దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు సాధనమున్న రాయల్,బుల్లెట్ జయశ్యామ్ మాజీ కౌన్సి లర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, పట్టణ యువజన అధ్య క్షుడు శ్రీవారి సురేష్,వైయస్సార్సీపి నాయ కుల బాల్ శెట్టి చంద్ర శేఖర్, కొల్లూరు హరి నాథ్ నాయుడు, మని నాయుడు,పజిల్, ఆశ కిరణ్,వేలూరు రమేష్,కళ్యాణ్, విజయ్ కుమార్ రెడ్డి,ముని కుమార్, ప్రసాద్,ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## శీర్షిక : తొలి ఉగాది.



పుడమి ఆకు పచ్చని చీర కట్టుకుని...
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
ఇంద్రుడు మేఘ మాలికల విల్లులతో
తుంపర, తుంపరులుగా
చినుకుల బాణాలు విడుస్తూ ...
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
పండిన కొత్త చింత పులుపు వగరు మామిడి ఉరింపులు పలుకగా
భిన్నసంస్కృతులకు బహు పునాది వేస్తూ వచ్చింది తొలి ఉగాది..!
సంస్కృతి సంప్రదాయాలను ఒకటిగా చేసి చైత్ర మాసపు ఊసులు చెప్తూ
గండు కోయిల తీయని పాటలతో స్వాగతం సుస్వాగతం పలుకగా
వచ్చింది తొలి ఉగాది..!
పంచభూతాలు దీవించగా...
చావిడలో పంచాంగ శ్రవణాలు
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
తెలుగు లోగిళ్లలోన మామిడితోరణాలు,
షడ్రురుచులతో ఉగాదిపచ్చడి...
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
మీకు మీ కుటుంబ సభ్యులకు విశ్వావసు నామ సంవత్సర
ఉగాది పండుగ శుభాకాంక్షలు 2025
శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.

### పగడాల ప్రవీణ్ కు.....

## క్రోవర్తుల శాంతి నిరసన

### భారతీయ అంబేద్కర్ సేన



వీకోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి28: పగడాల ప్రవీణ్ మృతి పట్ల భారతీయ అంబేద్కర్ సేన మరియు బిఎస్పి తో కలిసి శాంతియుతంగా కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు స్థానిక బాబాసాహెబ్ అంబేద్కర్ సర్కిల్ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి భారతీయ అంబేద్కర్ సేన మరియు బిఎస్.పి ఆధ్వర్యంలో చేతులతో కొవ్వొత్తులు వెలిగించుకొని పగడాల ప్రవీణ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు ఈ సందర్భంగా భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షులు యు గణపతి మాట్లాడుతూ పగడాల ప్రవీణ్ ఓ మంచి క్రైస్తవ మతానికి చెందిన పాస్టర్ అని ఆయన ప్రసంగాలు చాలా మందికి సహాయ పడాలని ఆయన ద్వారా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు ముఖ్యంగా భారతదేశంలో బిజెపి అధికారం చేపట్టినప్పటి నుండి దళితులపై క్రైస్తవులపై ముస్లింలపై దాడులు జరుగుతూనే ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బిజెపి కానుసంధానంగా ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ ద్వారా పగడాల ప్రవీణ్ మృతి చెందారని అనుమానం తెలుగు రాష్ట్రాల ప్రజలను సోకిస్తుందన్నారు వెంటనే మృతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని మృతిపై ప్రజలకు వివరణ ఇవ్వాలన్నారు శాసనసభలో క్రైస్తవులకు ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చేటటువంటి ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు దొరస్వామి పలమనేరు నియోజకవర్గ బీఎస్పీ ఇన్చార్జి శ్రీనివాసులు బాస్ నేతలు వినోద్ కుమార్ నారాయణప్ప పెద్దయ్యెత్తిన బాస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ.....

# ఎన్. సాగర్ రాజ్ జన్మదిన వేడుకలు





కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 28: కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ ఎన్, సాగర్ రాజ్ జన్మదిన వేడుకలు కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ములో అయన మాట్లాడుతూ బీసీఎన్ విద్య సంస్థల లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది తనపై చూపిస్తు న్న ప్రేమ,ఆప్యాయత ఎంతో విలువైనదని తెలిపారు. తమ విద్యాసంస్థల లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు . బిసీ ఎన్ విద్య సంస్థలలో చెదువుకోని ఎంతో మంది విద్యార్థులు ప్రముఖ కార్పొరేట్ సంస్థలలో ను, ప్రభుత్వరంగా సంస్థలలోను పనిచేయుచున్నారని, దేశ విదేశాలలో ఉన్నత పదవులు నిర్వహిస్తున్నారని, ఇది తనకు ఎంతో గర్వంగా ఉన్నదనితెలిపారు. అనంతరం సాగర్ రాజ్ తన జన్మదినాన్ని పునస్కరించుకొని కేక్ ను కట్ చేయడం జరిగింది మరియు బిసియన్ విద్యాసంస్థ లో పనిచేయుచున్న బోధన, బోధనేతర సిబ్బంది ఆయనను గజమాలతో సత్కరిం చారు. ఈ సందర్భంగా తన జన్మదినోత్స వాన్ని పునస్కరించుకొని కుప్పం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంనకు ఆర్ వో ప్లాంట్ (వాటర్ ప్యూరీఫైర్ ), ప్రభు త్వ బాలికల కళాశాల వసతిగృహంనకు ఆర్వో ప్లాంట్ వాటర్ ప్యూరీఫైర్, నీటిసంపు మోటర్ ఆయన వితరణం చేసారు. కేఈసి సెక్రటరీ ఎన్ సాగర్ రాజ్ జన్మదినోత్సవా న్ని పునస్కరించుకొని కుప్పం గవర్నె మెంట్ హాస్పిటల్ ,కుప్పం డిగ్రీ కాలేజీ ఆధ్వ ర్యములో రక్తదాన కార్యక్రమమును నిర్వ హించారు. కుప్పం గవర్నెమెంట్ హాస్పిటల్ డాక్టర్ హరిప్రియ ఆధ్వర్యములో సుమారు 30 యూనిట్ ల రక్తాన్ని విద్యార్థులు దానం చేయడం జరిగింది. అనంతరం నిర్వహిం చిన ఉగాది ఉత్సవ్ కార్యక్రమములో సాగర్ రాజ్ ఉత్సహంగా పాల్గొని విద్యార్థు లకు తెలుగు సంవత్సర శుబాకాంక్షలు తెలియజేసారు . అనంతరం విద్యార్థులు సంగీత, సాహిత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమములో బి సి ఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్, కళాశాల వైస్ ప్రిన్సి పాల్ డా. ఎస్.భాస్కరన్, డిగ్రీ కాలేజీ ప్రిన్సి పాల్ సుధారాణి నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విమల జోసెఫ్, వివిధ విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కన్యకా పరమేశ్వరి అమ్మవారిని......

## దర్శించుకున్న నారా భువనేశ్వరి



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 28: కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి శుక్రవారం సాయంత్రం కుప్పం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించు కున్నారు. పట్టణం పాతపేటలో నెలకొని ఉన్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం నారా భువనేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద మహిళలు నారా భువనేశ్వరికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఫోటోలు దిగారు. ఆలయం తరపున ఆమెకు అమ్మవారి ఫోటో అందించారు.



### సిద్ధార్థరెడ్డికి...

## యువజన బాధ్యతలు

కర్నూలు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కీలక నియామకాలు చేపడుతున్నారు. పార్టీకి వరుసగా నేతలు గుడ్ బై చెబుతున్న తరుణంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీలో కొనసాగుతున్న వారికి బాధ్యతలు అప్పగించేందుకు సిద్ధమయ్యారు. పార్టీ అనుబంధ విభాగాల బలోపేతమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. అందులో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి కీలక బాధ్యతలు కట్టబెట్టారు. కొంతమంది సీనియర్లతో పాటు మహిళా నేతలకు కూడా ప్రాధాన్యమిస్తూ అనుబంధ విభాగాలను ప్రకటించారు. త్వరలో జగన్ జిల్లాల పర్యటన ఉంటుందన్న నేపథ్యంలో ఈ నియామకాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.పార్టీలో క్రమశిక్షణ కమిటీని పునరుద్ధరించారు జగన్మోహన్ రెడ్డి. పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్గా శెట్టిపల్లి రఘురామిరెడ్డి నియమించారు. సభ్యులుగా రెడ్డి శాంతి, తానేటి వనిత, కైలే అనిల్, విశ్వేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్గా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి బాధ్యతలు కట్టబెట్టారు జగన్. రాష్ట్ర ప్రచార విభాగం అధ్యక్షుడిగా కాకుమాను రాజశేఖర్ నియమితులయ్యారు. అయితే వీరి నియామకం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలో జిల్లాల పర్యటనకు జగన్మోహన్ రెడ్డి సిద్ధపడుతున్న తరుణంలో.. ఈ నియామకాలు జరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. ఎన్నికల ఫలితాల తర్వాత నేతలు వరుసగా పార్టీని వీడుతున్నారు. పార్టీలో కీలక నేతగా ఉన్న విజయసాయిరెడ్డి సైతం పదవులతో పాటు పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి వచ్చిన నేతలు సైతం బయటకు వెళ్లిపోయారు. అందుకే అనుబంధ విభాగాలను మరింత బలోపేతం చేయాలని భావించారు జగన్మోహన్ రెడ్డి. పార్టీ నుంచి బయటకు వెళ్లిన నేతల స్థానంలో కొత్తవారిని నియమిస్తున్నారు. అయితే గత 10 ఏళ్లలో కనిపించని అనుబంధ విభాగాలను బలోపేతం చేయాలని భావిస్తుండడం విశేషం.గత కొంతకాలంగా రాజకీయంగా సైలెంట్ గా ఉన్నారు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చాలా యాక్టివ్ గా పని చేశారు. పార్టీ అధికారంలోకి రావడంతో జగన్మోహన్ రెడ్డి ఆయనకు శాప్ చైర్మన్ పోస్ట్ ఇచ్చారు. అయితే ఇప్పుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సైలెంట్ కావడంతో ఆయన పార్టీ మారతారని ప్రచారం జరిగింది. కానీ ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారు. ఇటువంటి తరుణంలో జగన్మోహన్ రెడ్డి ఆయనకు ఏకంగా రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించడం విశేషం.

# ఏపీలో నూతన అంగన్వాడి కేంద్రాలను నిర్మించండి

## అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధులను మంజూరు చేయండి..

## సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం

## 1840 నూతన అంగన్వాడి కేంద్రాల ఏర్పాటుకు తక్షణ చర్యలు

## 30 కోట్ల రూపాయలను విడుదల చేసిన ఎన్డీఏ సర్కార్

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..

చిత్తూరు (ఢిల్లీ),చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 28: స్వర్ణాంధ్రా వైపు అడుగులేస్తున్న ఆంధ్రప్రదేశ్లో.., నూతనంగా అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి.., ఏపీ సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటును అందించాల ని.. కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆయన విన్నపాన్ని మన్నిం చిన ఎన్డీఏ సర్కార్ తక్షణమే స్పందించి, ఆంధ్రప్రదేశ్లో నూతనంగా 1840 అంగ న్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకుగాను 30 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.ఢిల్లీ పార్లమెంటు లో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ..., శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో... ఆంధ్రప్రదేశ్లోని అంగన్వాడి కేంద్రాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటని వివరణ కోరుతూనే.., ఏపీలో నూతనంగా నిర్మిం చబోయే అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా 92 వేల అంగన్వాడి కేంద్రా లన్నాయని పేర్కొన్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు.., అప్గ్రేడేషన్ కోసం సగటు అంగన్వాడి కేంద్రాలలో సుమారు 6.5 శాతం ఉందనీ.., ఈవిధంగా ఏపి విషయా న్ని పరిశీలిస్తే 5 శాతం వెనుక బడిన విష యాన్ని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చా రు. అదేసమ యంలో ఆంధ్రప్రదేశ్లోని అంగ న్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కూడా అంతంత మాత్రమే ఉన్నాయ నీ.., అక్కడ పనిచేసే సిబ్బంది చాలీ చాలనీ జీతాలతో విధులను నిర్వర్తిస్తూ..,తమ గోడును ఎవ్వరికి చెప్పాలో తెలియక సత మతమవుతు న్నారని, సిబ్బంది దుస్థితిని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారాయన. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, ఏపీలో అంగన్వాడి కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని ఆయన విన్నవించారు. ఇందుకు యూనియన్ మినిస్టర్ సానుకూ లంగా స్పందించారు.. ఆంధ్రప్రదేశ్కు సంబం ధించి సుమారు 864 అంగన్వాడి కేంద్రాలు ఆమోదించ బడ్డాయని సమాధానం ఇచ్చా రు. మిషన్ ఫోషన్ ప్రారంభమై నప్పటి నుంచి %వీచీ=జు–+ూ% పథకం ఆధ్వర్యంలో నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. అట్టడుగు ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదు పాయాలను కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు.అయితే %వీచీ=జు+ూ% పథకం కింద ఆంధ్రప్రదేశ్ కు నిధుల ను విడుదల చేయలేదని వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ కట్టుబడి ఉందని యూనియన్




మినిస్టర్ ఉద్ఘాటించారు. అనంతరం ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ..తాను లోకసభలో.., సభ ముందుంచిన అంశాల ను పరిగణనలోకి తీసుకొన్న కేంద్ర ప్రభు త్వం.. తక్షణం స్పందించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్లో నూతనంగా అంగన్వాడీ కేంద్రాలను నిర్మించేందుకు సుముఖత వ్యక్తం చేసిందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా నిధులను కూడా తక్షణం మంజూరు చేయడం ఎన్డీఏ సర్కార్ చిత్త శుద్ధికి నిదర్శనమని,కొనియాడారు. సాను కూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వానికి, ఆయన ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలిపారు.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036